జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం, మే 3 2025 www.prajajyothinews.com పేజీలు :10



# పంచాయతీ అధికారుల సమీక్ష సమావేశం

## - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో



**చండూరు మే 2 (ప్రజా జ్యోతి)** మునుగోడు నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారం, చెప్పటాల్సిన అభివృద్ధి పనులు, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై నల్గొండ యాదాద్రి జిల్లాకు చెందిన డిపిఓలు డిఎల్పిఓలు, నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు, మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి మురుగు కాలువల నిర్వహణ సరిగా ఉండకపోవడం వల్ల దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని పల్లెలు క్లీన్ గా ఉంచాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శుల పైన ఉందన్నారు... మనిషి ఎక్కువగా అనారోగ్యం

# రైతులపై సాగు భారం



- దుక్కులు దున్నుతున్న రైతులు
- అయినా ఊసేలేని పంట రుణాలు
- విత్తనాలు,ఎరువులపై ఆందోళన
- కష్టాలు తీర్చాలని అన్నదాతల వేడుకోలు
- రోజురోజుకు రెట్టింపు అవుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు
- పెట్టుబడి వ్యయంతో రైతుల ఆందోళన

**నిడమనూరు,మే02(ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలకు అనుకూల పరిస్థితులు ఉన్నట్టు వాతావరణ నిపుణులు చెబుతుండటంతో కోటి ఆశలతో రైతులు వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. ముందస్తుగా వర్షాలు కురుస్తుండటంతో పంటల దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలో పంటలపై రోజురోజుకు సాగుభారం ఎక్కువవుతోంది. యేటా పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో వానకాలం (ఖరీఫ్)పంటల సాగుకు చేలను సిద్ధం చేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం వేసవి (ఖరీఫ్)దుక్కుల పనులు జోరుగా సాగుతున్నా యి.పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సన్న రైతుపై మరింత సాగుభారం పడుతోంది. ఒక్కో గ్రామంలో 40నుంచి60ట్రాక్టర్లు కనిపిస్తున్నాయి. పెరిగిన ఇంధన ధరలతో పంటల సాగు చేయడం కష్టమవుతోందన్న అభిప్రాయలు వక్తమవుతున్నాయి. ఏటేటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నా దానికి అనుగుణంగా మద్దతు ధరలు పెరగకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ.107.16ఉండగా, లీటర్ డీజిల్ ధర రూ.95.39లుగా ఉంది. ప్రస్తుతం వేసవిదుక్కుల పనులు ఊపందుకోవడంతో గ్రామాల్లో ట్రాక్టర్లు కూడా బిజీగా మారిపోయాయి.

**-పెరుగుతున్న ట్రాక్టర్ కిరాయిలు**

డీజిల్ ధరలకు అనుగుణంగానే ట్రాక్టర్ యజమానులు అద్దెలను పెంచేయడంతో అన్నదాతలపై భారం పడుతుంది. గంటకు రూ.1100నుంచి రూ.1200వరకు యేటా గంటకు రూ.200నుంచి రూ.300వరకు అద్దెలను పెంచేస్తున్నారు. డీజిల్ ధరలు పెరుగడంతో తమకేమీ గిట్టుబాటు కావడం లేదని ట్రాక్టర్ యజమానులు పేర్కొంటున్నారు.

## చేనేత వస్త్రాలు

# డూప్లికేట్ రాకుండా చర్యలు





- నేతన్న నెలవుగా పోచంపల్లి
మార్కెటింగ్ చేపించేందుకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు
290 కోట్లు పొదుపు పథకం ద్వారా విడుదల
- రాష్ట్ర వ్యవసాయం మార్కెటింగ్ కోపరేటివ్
హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్
శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- కొండ లక్ష్మణ్ బాపూజీ పేరిట నెలకొల్పిన అవార్డ్స్ కొనసాగిస్తాం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
చేనేత కార్మికుడికి 18 వేలు అనుబంధ కార్మికుడికి 6 వేలు జమ
- ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్

## ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై జిల్లా కలెక్టర్లు

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు రాష్ట్రంలోని 28 జిల్లాలలో ఎంపిక చేసిన 28 పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి**

**ఈనెల 4 నిర్వహించనున్న నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి- రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశం**



# ప్రాణం తీసిన ఈత సరదా

- ఈత నేర్చుకునేందుకు వెళ్లి బాలుడి మృతి
- గ్రామంలో విషాదఛాయలు



**చింతలపాలెం మే 3 (ప్రజా జ్యోతి) :** కృష్ణానదిలో సరదాగా ఈత నేర్చుకునేందుకు వెళ్లి బాలుడు మృతి చెందిన హృదయ విషాదకర సంఘటన చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్టు కాలనీలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పులిచింతల ప్రాజెక్టు కాలనీ గ్రామానికి చెందిన కొమ్ము వెంకటేశ్వర్లు కుమారుడు కొమ్ము లోకేష్ (14) కాపుగల్లు లోని వసతిగృహం లో ఉంటూ 8వ తరగతి పూర్తి చేశాడు. వేసవి సెలవులు కావడంతో ఇటీవలే ఇంటికి తిరిగి వచ్చాడు. సరదాగా స్నేహితులతో కలిసి ఈత నేర్చుకుందామని దగ్గరలో ఉన్న కృష్ణానది దగ్గరికి వెళ్ళాడు ఈత నేర్చుకునే క్రమంలో నడుము కట్టిన డబ్బా ఊడి పోవడంతో కృష్ణా నదిలో ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. గమనించిన తోటి స్నేహితులు కేకలు వేసుకుంటూ ఊళ్లోకి వచ్చి విషయం చెప్పడంతో స్థానిక మత్స్యకారులు వెంటనే స్పందించి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ, అప్పటికే నీట మునిగి మృతిచెందాడు. ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వడదెబ్బపై అవగాహన కల్పించాలి



**గరిడేపల్లి,మే 02(ప్రజా జ్యోతి):** వడదెబ్బపై అవగాహన కల్పించాలని మండల విద్యాధికారి డా,నరేష్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కట్టవారిగూడెంలో వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత తమ పనులు చేసుకోవాలని,అత్యంత అవసరమైతే తప్ప ఈ ఎండలకు బయటికి వెళ్లోదన్నారు.చిన్న పిల్లలు వృద్దులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు చాలా అప్రమత్తంగా ఉండాలని బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు,టోపి,రుమాలు దరించాలన్నారు.నీరు మరియు ద్రవపదార్థాలను, ఎక్కువగా తీసుకొని కూల్ డ్రింక్స్,ఆల్కహాల్ కి దూరంగా ఉండాలన్నారు.ఓఆర్ఎస్(%ూ=ూ%) పాకెట్స్ ఆశా కార్యకర్తల వద్ద అందుబాటులో ఉంచామన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యన్.అంజయ్య,ఎల్ టి ఉపేందర్,ఏఎన్ఎమ్స్ కవిత,అరుణ,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**చిట్యాల మే 02(ప్రజా జ్యోతి)** డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మల్లం యాదయ్య 29వ వర్ధంతి సందర్బంగా నిర్వహించిన వాలిబాల్ పోటీలో గెలిచినా ఏకలవ్య టీమ్ మొదటి బహుమతి మూడు వేలు,రెండవ బహుమతి రెండు వేల రూపాయల కుమారులు మల్లం స్వామి,మల్లం మహేష్ అందచేయడం జరిగింది.ఈ పోటీలకు సహకరించిన క్రీడాకారులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎంపీటీసీ అరూరి శ్రీనివాస్,డి వై ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్, ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్,డి వై ఎఫ్ ఐ మాజీ నాయకులు దేశబోయిన నరసింహ, దేశబోయిన లింగస్వామి,నాతి కిరణ్,గోలి సాయి కిరణ్,ఆడెపు రమేష్,అరూరి పవన్, సురకంటి బుచ్చిరెడ్డి, సురకంటి మోహన్ రెడ్డి, మేడి మనోజ్,కూరాకుల బాలు, గడ్డం నర్సి రెడ్డి,అంతటి ఆది ప్రకాష్, యశ్వంత్,మామిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు రాష్ట్రంలోని 28 జిల్లాలలో ఎంపిక చేసిన 28 పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి ఈనెల 4 నిర్వహించనున్న నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశం**




**నల్గొండ మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. శుక్రవారం అయన హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాబితాలో ఎవరైనా అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు పైలెట్ మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని తెలిపారు. ప్రతి మండలానికి రెండు బృందాలను ఏర్పాటు చేయాలని, స్థానిక తహసిల్దారును ఒక బృందంలో, మరో తహసిల్దారును ఇంకొక బృందంలో ఏర్పాటు చేయాలని ,మొత్తం ఒక గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండాలన్నారు. రెవెన్యూ సదస్సులకు సంబంధించి ముందుగానే గ్రామంలో దరఖాస్తు ఫారాలను ఇవ్వాలని, గ్రామాలను సందర్శించే సమయంలో సంబంధిత గ్రామ రికార్డులన్నింటిని బృందాలు వెంట తీసుకువెళ్లాలని, అలాగే హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. భూభారతి అవగాహన సదస్సులలో రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల అరవై వేల మంది రైతులు, ప్రజలు పాల్గొన్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. ఈనెల 4న నిర్వహించనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. నీట్ పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు, ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్ష కేంద్రాల పరిధిలో జీరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని,జిల్లా యంత్రాంగం వ్యక్తిగత శ్రద్ద తీసుకొని నీట్ పరీక్ష సజావుగా నిర్వహించాలని చెప్పారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి. ఎల్. ఎ డైరెక్టర్ మకరంద్,హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి. పి. గౌతమ్, లా%ు% ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొనగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్ పి శరత్ చంద్ర పవార్, ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, అదనపు ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, నీట్ నోడల్ అధికారి శ్రీనివాసులు, తదితరులు హాజరయ్యారు.



# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాడాలి: తుమ్మల వీరారెడ్డి

**చిట్యాల మే02(ప్రజా జ్యోతి)** ఎనిమిది గంటల పని దినాల కోసం ఎంతో మంది కార్మికులు ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా సాధించిన పని గంటలను నేటి పాలకులు యాజమాన్యాలకు అనుకూలంగా చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో శుక్రవారం రాత్రి సిపిఎం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి వీరారెడ్డి మాట్లాడారు. అమెరికా లోని చికాగో నగరంలో జరిగిన రోజుకు ఎనిమిది గంటల పని దినాల మహత్తర పోరాటంలో ఎర్రజెండా పుట్టిన రోజును మేడే 1 గా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నదని అన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ,ఆ నిర్ణయాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు.వారితో పాటు గ్రామ సెంటర్ లో ఏర్పాటు చేసిన సిపిఎం జెండాను ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవిష్కరించి మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, తుమ్మల పద్మ, మండల నాయకులు ఐతరాజు నర్సింహ,లడే రాములు, కోనేటి రాములు, ప్రజా



నాట్య మండలి జిల్లా కమిటీ సభ్యురాలు విజయ, పార్టీ నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశ్,సహాయ కార్యదర్శి దేశపాక సైదులు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పార్వతమ్మ, జయమ్మ, విష్ణుమూర్తి, గణేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఉరుమడ్ల గ్రామంలో కూడా మేడే సందర్భంగా డప్పు వాయిద్యాలతో,కోలాట నృత్యాలతో ప్రదర్శన నిర్వహించి ఎర్రజెండా లను ఎగురవేశారు.

# చేనేత వస్త్రాలు డూప్లికేట్ రాకుండా చర్యలు

**- నేతన్న నెలవుగా పోచంపల్లి**
**మార్కెటింగ్ చేపించేందుకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు**
**290 కోట్లు పొదుపు పథకం ద్వారా విడుదల**
**- రాష్ట్ర వ్యవసాయం మార్కెటింగ్ కోపరేటివ్ హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**- కొండ లక్ష్మణ్ బాపూజీ పేరిట నెలకొల్పిన అవార్డ్స్ కొనసాగిస్తాం**
**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**చేనేత కార్మికుడికి 18 వేలు అనుబంధ కార్మికుడికి 6 వేలు జమ**
**- ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్**





**భూదాన్ పోచంపల్లి, మే 02 (ప్రజాజ్యోతి)** చేనేత వస్త్రాలు డూప్లికేట్ రాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున ఇక్కత్ పరిశ్రమపై జరిగిన చేనేత సదస్సులో రాష్ట్ర వ్యవసాయం మార్కెటింగ్ కోపరేటివ్ హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తడక వెంకటేష్ ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేసి చేనేత సమస్యలు వివరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత రంగాలను ప్రోత్సహించేందుకు 290 కోట్లు పొదుపు పథకం ద్వారా విడుదల చేయడం జరిగిందని 75 వేల నుండి 1.50 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. చేనేత వస్త్రాలు డూప్లికేట్ రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. భూదాన్ ఉద్యమానికి పేరుందిన పోచంపల్లి ప్రాంతంలో ధాన్యం కూడా ఎక్కువగా పండుతుందన్నారు. విద్యాశాఖ మహిళా శిశు సంక్షేమ శాఖల ద్వారా యూనిఫామ్స్ మెటీరియల్ను కొనుగోలు చేయిస్తామన్నారు. హెరిటేజ్ గ్రామంగా గుర్తింపు తెచ్చుకోవడం ఈ ప్రాంతం నేతన్న నెలవుగా మారిందన్నారు. ఉత్పత్తులు మార్కెటింగ్ చేపించేందుకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేపిస్తామన్నారు. త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణాలు అందించేటప్పుడు బంధువులుగా చూస్తూ సొంత సంస్థగా నడిపించినప్పుడే సహకార సంఘాలు బలపడతాయన్నారు. చేనేత సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. అలాగే భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేనేత సంఘాలన్నీ కలిసి ఐక్యతతో నిలబడడం అభివృద్ధికి చిహ్నం అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ పేరిట నెలకొల్పిన అవార్డ్స్ కొనసాగిస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరుస్తామన్నారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్ మాట్లాడుతూ పొదుపు పథకాలన్నీ అమల్లోకి తెస్తామన్నారు ఆర్డీలు కట్టిస్తా మన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి 18 వేలు అనుబంధ కార్మికుడికి 6 వేలు జమ చేసే పద్ధతి వచ్చే నెల నుండి అమల్లోకి వస్తుందన్నారు. చేనేత వస్త్రాలైన బెడ్షీట్లు టవల్స్ లుంగీలు మార్కెటింగ్ చేసేందుకు ప్రోత్సాహకరంగా షో రూమ్లను ఏర్పాటుచేసి విక్రయానికి చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా టెక్స్టైల్స్ డిప్లమా కోర్సులో 60 మంది అభ్యసిస్తున్నారని తెలియజేశారు. గతంలో 57 సంవత్సరంల వారికే బీమావర్తించేదని, ప్రస్తుత ప్రభుత్వం వయసుతో నిమిత్తం లేకుండా వృద్ధులైన వారికి ఐదు లక్షల బీమాను వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు తడక వెంకటేశం, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు మురళి మదన్ గోపాల్ స్వామి భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు ఆర్డీవో శేఖర్ రెడ్డి చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# ఫహల్గామా ఉగ్ర దాడి బాధాకరం

**- వర్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

**కోదాడ టౌన్ ,మే 2 (ప్రజా జ్యోతి):** జమ్మూకాశ్మీర్ పహల్గామాలో జరిగిన ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కమిటీ సాధారణ 3వ సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు ముందుగా పహల్గామా ఉగ్ర దాడిలో 28 మంది భారతీయ పౌరులు మరణించిన వారికి కోదాడ వ్యవసాయం మార్కెట్ తరపున నివాళులర్పించి మౌనం పాటించారు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు గత 11 సంవత్సరాల నుంచి దేశంలో బీజేపీ హయాంలో ఉగ్రదాడులు కుల మత ఘర్షణలు పెరిగిపోయాయని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విలవమైందని కేంద్రాల్లో బిజెపి ప్రధాని మోడీ హెూం శాఖ మంత్రి అమిత్ షా దేశంలో జరుగుతున్న దాడులను అరికట్టడంలో నిమ్మకు నీరెక్కనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారని దుయ్య పుట్టారు హెూమ్ మంత్రి పదవికి అమీషా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు మరణించిన వారికి భారీగా ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో మార్కెట్ లో



ఉన్న సమస్యలను దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని చైర్పర్సన్ విజ్ఞప్తి చేశారు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి గార్ల తోనే నియోజకవర్గలకు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశం లో వైస్ చైర్మన్ బషీర్ గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్ డైరెక్టర్లు వీరబాబు మల్లు వెంకట్ రెడ్డి చింతకుంట్ల సూర్యం అభిరామ్ అమర్ సింగ్ నాగ వేణు మణెమ్మ వెంకటేశ్వర్లు శ్రీను అకౌంటెంట్ శ్రీను సూపర్వైజర్ రంజిత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- క్రీడలను ప్రారంభిస్తున్న ఆలేరు ఎస్సై రజనీకర్**



**ఆలేరు, మే 2(ప్రజా జ్యోతి):** క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆలేరు ఎస్సై రజనీకర్ అన్నారు. ఆలేరు మండలం సారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరంలో వాలీబాల్ క్రీడలకు శిక్షణ అందిస్తున్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీ ధనుంజయ్, ఆలేరు ఎస్సై శ్రీ రజనీకర్ గారు మాట్లాడుతూ, క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్ కలిగి ఉండడం వలన వారికి భవిష్యత్తులో విశేష అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థుల కోసం ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిరాజ్ అధ్యక్షత వహించగా, ప్రత్యేక అతిథులుగా మార్కెట్ డైరెక్టర్ కిష్టయ్య, మాజీ ఎంపిటిసి రచ్చ రామ్, నరసయ్య, కంటి నాగరాజు, ప్రొఫెషనల్ ఎస్సై ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, సంజీవరెడ్డి, రాజేశ్వరరావు, దయాకర్, శేఖర్, ఎఎన్ఎం అనూజ తదితరులు పాల్గొన్నారు.

## బాల విజ్ఞాన మేళ " సమ్మర్ క్యాంప్ " మే 3 న ప్రారంభం

### మే 3 నుండి బాల విజ్ఞాన మేళ సమ్మర్ క్యాంప్ ప్రారంభ

**కోదాడ టౌన్, మే 02 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణం పీఎం శ్రీ జడ్పీ బాలురవన్నత పాఠశాల ప్రాంగణంలో మే నెల 3 వ తేదీ నుండి 15తేదీ వరకు బాలవిజ్ఞానమేల సమ్మర్ క్యాంపు నిర్వహించ బడునని జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర బాధ్యులు షేక్ .జాఫర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గొల్లమూడి రమేష్, ఉపాధ్యక్షులు బడుగుల సైదులు గురువారం నాడు కోదాడ పట్టణంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కోదాడ మండల విద్యాశాఖ, సూర్యాపేట జిల్లా జనవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న బాలవిజ్ఞా నమేల సమ్మర్ క్యాంపు మే మూడవ తేదీ ప్రారంభ కార్యక్రమానికి కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ గారు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. 6 నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సైన్సు ,గణితం, భాష, వ్యక్తిత్వ వికాసం, డ్రాయింగ్ తదితర విషయాలలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు కార్యక్రమాలునిర్వహించబడతాయని తెలిపారు.




## మే 20న కార్మిక సంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు



**పెన్ పహాడ్ మండలం మే 2 (ప్రజా జ్యోతి):** మే 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు వెల్లడించారు. శుక్రవారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కార్మిక వర్గం పోరాడి సాధించుకు న్న కార్మిక చట్టాలను మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలను కార్మికులను బానిసత్వంలోకి తీసుకెళ్లే పద్ధతులు రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని ప్రస్తుతం కార్మిక చట్టాలను మార్చే ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను పెంచి పోషిస్తుందని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెచేయాలని ఈ సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా తన సంపూర్ణ మద్దతు ప్రకటించినది తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం కూడా ఈనెల 20వ జరిపే సమ్మెకు సమాయత్తం కావాలని ఆయన కోరారు

## ఇంటర్మీడియట్ అడ్మిషన్లు తేదీలు ఖరారు

### తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం....

### అప్లికేషన్ తేదీలను సద్వినియోగం చేసుకోవాలి...

### ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి.....

**నడిగూడెం, మే 01 ,ప్రజా జ్యోతి:** పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల కొరకు తెలంగాణ మోడల్ స్కూల్ మే 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా సేకరించబడుతుందని కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులందరూ ఈ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మే 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో అప్లికేషన్లు తీసుకోబడతాయని తెలిపారు..

## పదవతరగతి ఫలితాలలో మండల టాపర్ కు అభినందన సన్మానం..



**నడిగూడెం, మే 2, ప్రజా జ్యోతి:** చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదలతో చదివితే దేన్నైనా సాధించవచ్చునని నిరూపించిన షేక్.నజ్మీన్ ను నడిగూడెం గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. .మండల కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 543 మార్కులతో మండల టాపర్ గా నిలవడం పట్లహర్షం చేశారు.. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ విద్య ద్వారానే దేనినైనా సాధించవచ్చునని భవిష్యత్తులో ఉన్నత చదువులకు అండగా ఉంటామని అన్నారు. తమ వంతు ఆర్థిక సహాయంగా 5500 అందించారు. తమ కూతురు మండల టాపర్ గా నిలవడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, మక్కా మసీద్ సదర్ ఎస్.కే.రియాజ్,ఉపాధ్యాయులుమీరాజిద్దీన్ ,ఇంతియాజ్,ముజఫర్ రెహమాన్, మరియు, రియాజ్, ఎండి రఫీ, పాషా, తదితరులు పాల్గొన్నారు....

## నడిగూడెంలో మరో విద్యా కుసుమం



**నడిగూడెం, మే 2, ప్రజా జ్యోతి:** నడిగూడెంలో మరో విద్యా కుసుమ వెల్లువిరిచింది. నడిగూడెం గ్రామానికి చెందిన దేవరంగుల రాము,మీనా దంపతుల కుమార్తె దేవరంగుల సిరి ఇటీవల ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించి,పాఠశాల టాపర్ గా నిలిచారు. దేవరంగుల సిరి మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట గ్రామంలో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ పాఠశాల / కళాశాలలో విద్యనిభ్యసించారు. సిరి తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందినవారు అయినప్పటికీ, బాలికల చదువును ప్రోత్సహించేందుకు దూర ప్రాంతమైన భయపడకుండా చదివించినందుకు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువులో టాపర్ గా నిలవడంతో సిరిని, ఆమే తల్లిదండ్రులను గ్రామస్తులు అభినందించారు. చదువులో రాణించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గ్రామస్తుల ఆకాంక్షించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కావాల్సిన స్థలం పై రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో...**



**చండూరు మే 2 (ప్రజా జ్యోతి)** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్మించబోయే ఇంటిగ్రెటెడ్ పాఠశాల కు అవసరమయ్యే స్థలానికి సంబంధించి మునుగోడు లోని క్యాంప్ కార్యాలయం లో రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మునుగోడు కేంద్రంలోనే నిర్మించాలనే తలంపుతో ప్రభుత్వ భూమి ఎక్కడెక్కడ ఉందనే విషయాలపై ఆరా తీశారు... మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు ఎన్ని కబ్జాకు కురయ్యాయి ఎంత మిగిలి ఉంది సర్వే చేసి తేల్చాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంతోపాటు భవిష్యత్తు లో ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టడానికి భూమి అవసరం ఉందని ప్రభుత్వ భూమి ని గుర్తించి దానిని ప్రజా అవసరాలకు ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు.. మునుగోడు నలుమూలల ప్రభుత్వ సర్వే చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు ఈ సమీక్ష సమావేశం లో చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఎమ్మార్వో నరేందర్, డిప్యూటీ ఎమ్మార్వో నరేష్, సర్వేయర్ నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

# విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- ప్రభుత్వ డిగ్రీ , జూనియర్ కళాశాల్లో అడ్మిషన్లు తీసుకోవాలి**

**- తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్**



ప్రభుత్వ కళాశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రామున్నపేట తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత మార్కులు సాధించిన కాలేరు నందిని, కాలేరు శ్రేష్ట లను ఆమె వారి ఇండ్లకు వెళ్లి ఘనంగా సన్మా నించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు . మరెన్నో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ తత్వ ప్రపంచంలో విద్యను అభ్యసించి ఉద్యోగ అవకాశాలనుొరుగుపరుచుకోవాలని ఆమె అన్నారు. పోటీ ప్రపంచంలో అమ్మాయిలు అబ్బాయిలతో పోటీపడి ప్రపంచంలో తీసుపోకుండా ముందుకు కదులు తున్నారని అన్నారు. తల్లిదండ్రులు అమ్మాయిలని తక్కువ చూపు చూడకుండా అబ్బాయిలతో సమానంగా వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించాలని తెలిపారు. తమ ప్రతిభను చాటుతూ భారతదేశంలో అమ్మాయిలు ప్రతి రంగంలో అబ్బాయిల కంటే ముందున్నారని చెప్పారు. ఎవ్వరు కూడా అమ్మాయిలు అని చదువును మధ్యలో ఆపొద్దని ఆమె కోరారు యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు గారు ప్రభుత్వ కళాశాలలో ఉన్నత రిజల్ట్ ని సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడున్న రోజులలో మనం ఎన్నో రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి వారికి ఉన్నత చదువుల కు ప్రోత్సహిస్తున్నారు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు వ్యసనాలకు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని కోరారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చు కోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కాలేజీలల్లో అడ్మిషన్లు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రభుత్వ కాలేజీలో అడ్మిషన్ చేసుకోని ఉన్నతమైన అధ్యాపకులు సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రవేట్ కాలేజీలో చేరి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఆమె కోరారు.మన మహానుభావులు జ్యోతిరాజ్ పూలే, సావిత్రి బాయ్ కన్న కలలు వారి ఆశయాలు ఇప్పుడు పూర్తవుతున్నాయని ఆమె తెలిపారు.

# పంచాయతీ అధికారుల సమీక్ష సమావేశం

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో**



**చండూరు మే 2 (ప్రజా జ్యోతి)** మునుగోడు నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారం, చెప్పటాల్సిన అభివృద్ధి పనులు, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై నల్గొండ యాదాద్రి జిల్లాకు చెందిన డిపిఓలు డిఎల్పిఓలు, నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు, మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి మురుగు కాలువల నిర్వహణ సరిగా ఉండకపోవడం వల్ల దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని పల్లెలు క్లీన్ గా ఉంచాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శుల పైన ఉందన్నారు... మనిషి ఎక్కువగా అనారోగ్యం పాలు కావడానికి కారణం త్రాగునీరు సరిగా లేకపోవడం మురుగు కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం అని, మురుగు కాలవల నిర్వాహనకు చెత్త సేకరణకు, త్రాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు... గ్రామాలలో త్రాగునీరు శానిటేషన్ ఈ రెండు బాగా చేస్తే ఎటువంటి సమస్య ఉండదన్నారు... గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా సరైన త్రాగునీరు అందించే విధంగా గ్రామ పంచాయతీల సమస్యలు పరిష్కరించే విధంగా ఇక్కడి నుండి మార్పు మొదలు కావాలన్నారు... మనసా వాచా కర్మణా ప్రతి ఒక్కరం కమిట్మెంట్తో పని చేస్తేనే ఇది సాధ్యమవుతు ందన్నారు... కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా విన్న గౌరవ శాసనసభ్యులు ఆ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వంతో మాట్లాడతామని హామీ ఇచ్చారు... గ్రామాలలో నెలకొన్న సమస్యలపై నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు తమ అభిప్రాయాలు తెలిపారు... క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అదేవిధంగా చెత్త సేకరణ శానిటేషన్ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు... గ్రామ పంచాయతీలో చేపట్టే అక్రమ నిర్మాణాలకు పంచాయతీ కార్యదర్శులు అడ్డగోలుగా అనుమతులు ఇవ్వద్దని సూచన చేశారు... మునుగోడు నియోజకవర్గం లోని ఏడు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని త్వరలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ మునుగోడు కార్యక్రమాన్ని తీసుకొని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఈ సమీక్షలో నిర్ణయించారు... చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు... మునుగోడు లో బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రతి ఒక్కరం ఏ రకంగా నైతే ఉద్యమం చేసి వాటిని నిర్మూలించమో అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై పనిచేయాలని కోరారు... గ్రామపంచాయతీ విస్తీర్ణాన్ని బట్టి ఆ విస్తీర్ణంలో 10 శాతం చెట్లను పెంచే విధంగా ముందు ముందు ప్రణాళికలు చేపట్టాలన్నారు.... ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలు, యాదాద్రి నల్గొండ జిల్లాల డిపిఓ లు, డి ఎల్ పి ఓ లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు....



# రైతులపై సాగు భారం



**-దుక్కులు దున్నుతున్న రైతులు**
**-అయినా ఊసేలేని పంట రుణాలు**
**-విత్తనాలు,ఎరువులపై ఆందోళన**
**- కష్టాలు తీర్చాలని అన్నదాతల వేడుకోలు**
**- రోజురోజుకు రెట్టింపు అవుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు**
**- పెట్టుబడి వ్యయంతో రైతుల ఆందోళన**

**నిడమనూరు,మే02(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలకు అనుకూల పరిస్థితులు ఉన్నట్టు వాతావరణ నిపుణులు చెబుతుండటంతో కోటి ఆశలతో రైతులు వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. ముందస్తుగా వర్షాలు కురుస్తుండటంతో పంటల దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనధారమైన జిల్లాలో పంటలపై రోజురోజుకు సాగుభారం ఎక్కువవుతోంది. యేటా పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో వానకాలం (ఖరీఫ్)పంటల సాగుకు చేలను సిద్ధం చేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం వేసవి (ఖరీఫ్)దుక్కుల పనులు జోరుగా సాగుతున్నాయి.పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సన్న రైతుపై మరింత సాగుభారం పడుతోంది. ఒక్కో గ్రామంలో 40నుంచి60ట్రాక్టర్లు కనిపిస్తున్నాయి. పెరిగిన ఇంధన ధరలతో పంటల సాగు చేయడం కష్టమవుతోందన్న అభిప్రాయలు వక్తమవుతున్నాయి. ఏటేటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నా దానికి అనుగుణంగా మద్దతు ధరలు పెరగకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ. 107.16ఉండగా, లీటర్ డీజిల్ ధర రూ. 95.39లుగా ఉంది. ప్రస్తుతం వేసవిదుక్కుల పనులు ఊపందుకోవడంతో గ్రామాల్లో ట్రాక్టర్లు కూడా బిజీగా మారిపోయాయి.

**-పెరుగుతున్న ట్రాక్టర్ కిరాయిలు**

డీజిల్ ధరలకు అనుగుణంగానే ట్రాక్టర్ యజమానులు అద్దెలను పెంచేయడంతో అన్నదాతలపై భారం పడుతుంది. గంటకు రూ. 1100నుంచి రూ. 1200వరకు యేటా గంటకు రూ. 200నుంచి రూ. 300వరకు అద్దెలను పెంచేస్తున్నారు. డీజిల్ ధరలు పెరుగడంతో తమకేమీ గిట్టుబాటు కావడం లేదని ట్రాక్టర్ యజమానులు పేర్కొంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేసే విధంగా రైతులు సాగు పనుల్లో యంత్రాలను వినియోగిస్తున్నారు. ప్రతి పనిని యంత్రాల సహాయంతోనే చేపడుతున్నారు. ప్రస్తుతం యంత్రాలతో వేసవి దుక్కులు దున్నడం, పంటచేలను చదును చేయడం, చెరువులు, కుంటల నుంచి నల్ల మట్టి, సేంద్రియ ఎరువులను తరలించడం, పత్తి కర్రలను తొలగించడం లాంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇలాంటి సమయంలో గత్యంతరం లేక రైతులు ట్రాక్టర్ యజమానులు అడిగినంత చెల్లించి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

**-యేటా రూ.కోట్ల భారం..**

ఇందన ధరలు పెరిగిపోవడంతో జిల్లా రైతాంగంపై యేటా కోట్ల రూపాయల భారం పడుతోంది. జిల్లాలో మొత్తం 5లక్షల80వేల140 మంది రైతులు ఉండగా 13లక్ష 50,000ఎకరాల్లో ప్రతియేటా వివిధ పంటలను సాగు చేస్తున్నారు. దుక్కి దున్నినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగిపోతున్నాయి. నాలుగైదు సంవత్సరాల క్రితం వరకు ఎకరానికి రూ. 15వేల నుంచి రూ. 20వేల వరకు ఖర్చయ్యేది. కానీ ప్రస్తుతం రూ. 30వేలనుంచి రూ. 40వేల వరకుపెట్టుబడి వ్యయం అవుతోందని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు కూలీల కొరతతో యంత్రాల వినియోగం విపరీతంగా పెరిగిపోతోందంటున్నారు. దీంతో యేటా రూ.కోట్ల భారం రైతులపై పడుతున్నది.

**-పెట్టుబడి ఖర్చులు పెరిగాయి-చల్లా శ్రీనివాస్ రెడ్డి, రైతు, లక్ష్మీపురం ,నిడమనూరు మండలం**

పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. డీజిల్ ధరలతో పాటు ఎరువులు, విత్తనాల ధరలు పెరగడంతో పెట్టుబడి వ్యయం పెరుగుతోంది. రైతులు పండించిన ధాన్యానికేమో ధరలు పెరగడం లేదు. ఒకవైపు వర్షాల భయం మరోవైపు గిట్టుబాటు ధర రాని స్థితి శాపంగా పరిణమిస్తోంది.

## నీట్ అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మే 4 న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ )అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ )అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్ష పై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ నీట్ పరీక్షకు 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 2087 మంది అభ్యర్థులు నీట్ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. 7 పరీక్ష కేంద్రాలు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. నీటి పరీక్ష రాసే అభ్యర్థులు ఒకరోజు ముందుగానే చూసుకోవాలని కోరారు. నీట్ - 2025 ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థులు ఉదయం 11 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఉన్నప్పటికీ బయోమెట్రిక్ అటెండెన్స్, తనిఖిని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు ఉదయం 11 కే చేరుకోవాలని, మధ్యాహ్నం1.30 గంటలకు కచ్చితంగా పరీక్ష కేంద్రం గేట్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డులో ఉన్న సూచనలన్నింటిని తు.చ తప్పకుండా పాటించాలని, ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో ఒకటి, అలాగే 4 ఐ 6 పోస్ట్ కార్డు సైజు కలర్ ఫోటోతో రావాలని తెలిపారు. గుర్తింపు కోసం డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్ లేదాకళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా ఇతర ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని చెప్పారు. ముఖ్యంగా ఆభరణాలు, భారీ దుస్తులు,బూట్లు ధరించి పరీక్ష కేంద్రం లోకి రాకూడదని, పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదని,అలాగే జామెట్రిక్ బాక్సులు, మొబైల్ ఫోన్, బ్లూటూత్, వాలెట్, రిస్ట్ వాచ్, కెమెరా, బెల్టు, గూగుల్స్, ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్ ,పెన్ ,స్కేల్, రైటింగ్ ప్యాడ్, లాగ్ టేబుల్, క్యాలిక్యులేటర్లు అనుమతించడం జరగదని తెలిపారు. పెన్ను కూడా పరీక్ష కేంద్రంలోనే ఇవ్వడం జరుగుతుందన్నారు. నీట్ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు ఇదివరకే జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశంలో విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించామని ,అలాగే సీసీటీవీల ఏర్పాటు, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాల మూసివేత, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163వ సెక్షన్ విధింపు, తాగునీరు, మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ పాకెట్ల ఏర్పాటు వంటి వాటిపై ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నీట్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే అభ్యర్థులు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1442 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, నీట్ పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, ఈ మీడియా సమావేశానికి హాజరయ్యారు.

## ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసులపై చర్యలు తీసుకుంటాం

**- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**





**భువనగిరి, మే 2(ప్రజాజ్యోతి)**శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలోఅదనపు డీసీపీ లక్ష్మీ నారాయణజిల్లా కలెక్టర్ హనుమంతరావు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఏప్రిల్ 24 నుండి మార్చి 25 వరకు,అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి కమిటీ సభ్యులు కమిటీ సమావేశంలో అధికారులతో చర్చించారు.జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,జిల్లాలో అట్రాసిటీ కేసుల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. కమిటీ పటిష్టంగా ఉండటం అభినందించారు .అట్రాసిటీ కేసులలో నిరూపణ లేని కేసులపై,కూడా స్పందించడం కమిటీ పనితీరుకు నిదర్శనం అన్నారు.పాలన పరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్న అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ,జిల్లాలో ప్రతినెల అన్ని మండలాల్లో సివిల్ రైట్స్,డే జరపాలని జిల్లా అధికారులందరికీ ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలో చార్జి సీటు స్పీడ్ అప్ గా ఉందని,జిల్లాల్లో విద్యా వ్యవస్థ మెరుగుపడాలని,పేద విద్యార్థులకు సిఎస్ఆర్ ఫండ్స్ నుండి సహాయం అందిం చేందుకు ఎమ్మెల్యే సహకారం, తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ యాదగిరి గుట్ట ఏసీపీలు కమిటీ సభ్యులు బి.సుదర్శన్,ఎస్ శివలింగం, కే,నర్సింగరావు బి తిరుమలేష్ బి,రాజన్ నాయక్, జిల్లా అధికారులు ఎస్సీ అభివృద్ధి అధికారి వసంత కుమారి నాగిరెడ్డి ఈ డి ఎస్ సి కార్పొరేషన్ శ్యాంసుందర్ గ్రౌండ్ వాటర్ అధికారి జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మగవారితో పాటు ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించాలి

**- సూర్యపేట జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యదర్శి బొడ్డు సాలయ్య**



**మోతె మే 2 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని గురువారం తెలంగాణ ఆడపిల్లల సమాన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యపేట జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యదర్శి బొడ్డు సాలయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆడపిల్లలకు అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు మగవారితో పాటు సమాన హక్కులు కల్పించాలని అన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను భారం అనుకోకుండా ఉన్నత చదువులు చదివించి మగవారితో పాటు పోటీ ప్రపంచంలో నిలబెట్టాలని తెలిపారు. ఆడపిల్లలు రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను పరిపూర్ణంగా ఉపయోగించుకొని ఉన్నత చదువులు చదివి దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. గ్రామాల్లో పట్టణాల్లో వివిధ ప్రాంతాలలో ఆడపిల్లలను చిన్నచూపు చూడవద్దని అవమానించ వద్దని లింగ బేధము చూప వద్దని స్వేచ్ఛ వాతావరణం కల్పించి వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరము పాటుపడా లని తెలియజేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఎన్ వి ఫౌండేషన్ ఇన్చార్జి వత్సవాయి లలిత, జిల్లా కమిటీ నాయకురాలు కాసాని అఖిల, అంగన్వాడీ టీచర్స్, పి పద్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పై గ్రామ సభలు

- జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద గరిడేపల్లి మండలం ఎంపిక
- మే 5 నుండి 12 వరకు షెడ్యూల్
- భూమి సమస్యలుంటే సద్వినియోగం చేసుకోగలరు

తహాసీల్దార్ బండ కవిత



**గరిడేపల్లి,మే 02(ప్రజా జ్యోతి):** భూమి సమస్యలుంటే భూ భారతి గ్రామ సభలు ద్వారా పరిష్కరించుకోవచ్చని తహాసీల్దార్ బండ కవిత తెలిపారు.సూర్యాపేట కలెక్టర్ ఆదేశానుసారం ఆర్డీఓ సమక్షంలో మండలంలో తొమ్మిది గ్రామ పంచాయతీల్లో భూ భారతి గ్రామ సభలు మే 05 నుండి 12 వరకు నిర్వహిస్తున్నామన్నారు.ప్రతి గ్రామ పంచాయతీకి బృందాలను కేటాయిస్తూ సంబంధిత అధికారును, సిబ్బందిని సమన్వయ భాధ్యతల కోసం నియమిస్తూ మండల స్థాయిలో ఉత్తర్వులు జారీ చేశారు.ఈ బృందాలు గ్రామ స్థాయిలో సభల నిర్వహణను పర్యవేక్షించి ప్రజల భూ సమస్యలను, అభిప్రాయాలను,అవసరాలను నమోదు చేయనున్నాయి. భూమి సమస్యలుంటే సద్వినియోగం చేసుకోగలరు. టీం1 కి తహసిల్దార్ బండ కవిత,టీం 2 కి డీఏవో ఎన్. రాజేందర్ రెడ్డి లు పర్యవేక్షించనున్నారు.సోమవారం రాయినిగూడెం జడ్పిహెచ్ఎస్,తాళ్ల మల్కాపురం యుపిఎస్, మంగళవారం కాల్వపల్లి ఎంపీపీఎస్,గడ్డిపల్లి జడ్పిహెచ్ఎస్,బుధవారం గరిడేపల్లి జెడ్పిహెచ్ఎస్, కుతుబుషాపురం యుపిఎస్, గురువారం గానుగబండ, వెలిదండ జడ్పీహెచ్ఎస్, శుక్రవారం సర్వారం యుపిఎస్,పొనుగోడు జడ్పిహెచ్ఎస్,మే 12 న కల్మలచెరువు జడ్పిహెచ్ఎస్ స్కూల్స్ నందు నిర్వహిస్తున్నామన్నారు.

# పిల్లలమర్రిలో శ్రీ భగవత్ రామానుజాచార్యుల తిరు నక్షత్ర వేడుకలు



**సూర్యాపేట రూరల్,మే02(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం శ్రీ భగవత్ రామానుజాచార్యుల స్వామి తిరు నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించి తదుపరి విశేష పూజలు నిర్వహించారు.మహిళా భక్తులచే శ్రీ మహా లక్ష్మీ విగ్రహానికి కుంకుమార్చన చేయించి తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్ ఆలయ ఛైర్మెన్ గుకంటి రాజబాబు భక్తులు అంకం భిక్షం, ముడుంభై సారిక,గవ్వ విజయ లక్ష్మీ,అహల్య,సువర్ణ,దేవరశెట్టి అనిత,సునంద, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం అన్నదాన సత్ర నూతన కమిటీ ఎన్నిక



**మఠంపల్లి మే 2 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్న నాయి బ్రాహ్మణ సత్ర అన్నదాన సత్ర నూతన కమిటీ శుక్రవారం ఎన్నిక జరిగింది అధ్యక్షులుగా మేళ్లచెరువు గ్రామానికి చెందిన గరిడేపల్లి సాంబయ్య ఉపాధ్యక్షులుగా మఠంపల్లికి చెందిన మునగపాటి ఆదినారాయణ గౌరవాధ్యక్షులుగా పిల్లుట్ల మల్లారావును ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగుతున్నట్లు సత్ర అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తాం అన్నట్లు తెలిపారు రేపు 11,12 తేదీల్లో జరుగు మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి తిరు కళ్యాణోత్సవాలు ఉచితంగా అన్నదానం మరియు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏదుళ్ళ మధుసూదన్ రెడ్డి నా ఆత్మీయుడు

- కష్ట, సుఖాలలో నా వెన్నంటి ఉన్నాడు
- మధుసూదన్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభలో మంత్రి కోమటిరెడ్డి



**నల్గొండ మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కష్ట,సుఖాలలో నా వెన్నంటి ఉన్న ఏదుళ్ళ మధుసూదన్ రెడ్డి నాకు అత్యంత ఆత్మీయుడని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వ్యక్తిగత సహాయకులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి (ఏపీవో) ఏదుళ్ళ మధుసూదన్ రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ శుక్రవారం నల్లగొండ పట్టణ సమీపంలోని మర్రిగూడ బైపాస్ ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డితో నా అనుబంధం 30 ఏళ్లు అని, ఎన్నో ఇబ్బందికర పరిస్థితుల్లో నా వెన్నంటి ఉన్నాడని పేర్కొన్నారు. తన వ్యక్తిగత సహాయకుడిగా ప్రతిరోజు వందలాదిమంది వస్తున్నప్పటికీ ఓపికతో వారి సమస్యలు విని తన దృష్టికి తీసుకువచ్చేవాడని అన్నారు.అనంతరం వారి సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కృషి చేశాడని పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ఎల్లవేళలా తనకు తోడ్పాటునందించిన మధుసూదన్ రెడ్డి మా కుటుంబ సభ్యులలో ఒకరిని తెలిపారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన తనకు నమ్మకంగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందాడని అన్నారు. ఉద్యోగిగా పదవి విరమణ పొందినప్పటికీ తాను రాజకీయంలో ఉన్నంతవరకు మధుసూదన్ రెడ్డి తనకు అండగా ఉంటాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి జ్యోతి దంపతులను మంత్రి ఘనంగా సన్మానించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మధుసూదన్ రెడ్డి కూతురు శ్రీనిధి రెడ్డి, వివిధ శాఖల పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సభను జయప్రదం చేయండి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 02(ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఎం సిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు,శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన ప్రదాత అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి 17వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న,జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1922 మార్చి 15న తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో జన్మించిన బి ఎన్ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రపంచం గర్వించదగ్గ పోరాటం చేశారని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఆరుగురు అగ్ర నాయకుల్లో బీఎన్ ఒకరని ఉన్నారు. ఆరంభం నుండి చివరి వరకు ఆయుధాన్ని చేతబట్టి సాయిధ పోరాటం నడిపిన అలుపెరగని దిశాలి కామ్రేడ్ బి ఎన్ అని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు ఎంపీగా ప్రజలు గెలిపించుకొని చట్టసభలకు పంపించారని అగ్రకులంలో పుట్టినప్పటికీ నిమ్న కులాల వారు పల్లకి మోసే బోయిలుగా ఉండరాదని రాజ్యాధికారం చేపట్టాలని సామాజిక న్యాయం పేరుతో అన్ని కులాలను వర్గాలను ఒక వేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత బీఎన్ది అని అన్నారు. బి ఎన్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం రాష్ట్రపతి అవార్డు ప్రధానం చేసి సత్కరించిందని, ఉత్తమ ప్రజానాయకుడు శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ నల్లగొండ జిల్లాకు రావడానికి రాజీ లేని పోరాటం నిర్వహించారని తెలిపారు. సూర్యాపేటలోని ఎల్ఐసి ఆఫీస్ రోడ్డులో భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద ఈనెల 9న 17వ వర్ధంతి కార్యక్రమాన్ని భీమిరెడ్డి అభిమానులు అనుచరులు, సహచరులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు నక్క శ్రీనివాస్ ఏపూరి సోమన్న, మురపాక ఉగ్రయ్య ,లింగంపల్లి ఓంకార్, ఎల్ పంచాయతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు సంవత్సరాల నుంచి తప్పించుకుని తిరుగుతున్న జీవిత ఖైదీని పట్టుకున్న పోలీసులు

**మఠంపల్లి మే 2 ప్రజా జ్యోతి** కేసు పూర్వపరాలు చెందినవాడు సూర్యాపేట జిల్లా,కోదాడ పోలీస్ డివిజన్,మఠంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు తిరుపతి, తండ్రి పేరు అంకాలు, 31 సం॥ రాలు,, అను అతను 2012 సంవత్సరంలో,రాచకొండ (అప్పటి సైబరాబాద్)కమిషనరేట్ లోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యకిని దారుణంగా హత్య చేసిన కేసులో (క్రైం నంబర్ 427/2012) ప్రధాన నిందితుడిగా అరెస్టయ్యాడు.ఆ తదుపరి, 2015 లో రంగా రెడ్డి జిల్లా 3 వ అదనపు సెషన్స్ కోర్టు వారు,విచారణ అనంతరం,సదరు తిరుపతికి జీవిత ఖైదు శిక్షను విధించటం జరిగింది.ఆ తర్వాత అట్టి శిక్షను అమలు చేసేందుకు, సదరు తిరుపతిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించటం జరిగింది.అక్కడ జైల్లో సి క్లాస్ ఖైదీగా శిక్షను అనుభవిస్తున్న బొడ్డు తిరుపతి(శిక్షా ఖైదీ నంబర్ 4358) 2019 ఆగస్టు 17వ తేదీన ముప్పై రోజుల పెరోల్ పై విడుదల కావటం జరిగింది.పెరోల్ అనంతరం తిరిగి చర్లపల్లి జైలకు తిరిగిరాకుండా,కోర్టు విధించిన శిక్షను గౌరవించకుండా,సదరు బొడ్డు తిరుపతి,కావాలనే చట్టం నుండి గత ఆరు సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్నాడు.ఈ పరారీలో ఉన్న ఘటనపై చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ నివేదిక ఆధారంగా,మట్టంపల్లి పోలీస్ స్టేషన్లో క్రైం నంబర్ 31/2024, సెక్షన్ 224 ఐపిసి ప్రకారం కేసు నమోదు చేశారు.చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న ఈ కేసు విషయంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ, ఐపీఎస్ ఆదేశాల మేరకు,కోదాడ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రీధర్ రెడ్డి ఈ కేసు వివరాలను తిరిగి క్షుణ్ణ గా పరిశీలించి,కొన్ని ఆధారాలను సేకరించి ,అంబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని,ఐటీ విభాగానికి చెందిన ఆర్ఎస్ఐ రాజశేఖర్ సహకారంతో ఆధునిక డేటాబేస్‌లు,ట్రాకింగ్ సిస్టమ్లు,నిఘా పద్ధతులను వినియోగించి నిందితుడి ఆచూకీ కనుగొన్నారు.చివరకు, గుంటూరు జిల్లాలో నిందితుడు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక పోలీస్ బృందం,సీఐ జి.సి.రాజు,ఎస్ఐ బాబు, కానిస్టేబుల్



3139 ఎం.రామరావు,కానిస్టేబుల్ 3376 శంబయ్య తో కలిసి నిందితుడు బొడ్డు తిరుపతిని గుంటూరు పట్టణంలో అరెస్ట్ చేశారు.వివరణాత్మక విచారణలో,నిందితుడు సదరు బొడ్డు తిరుపతి,తన అసలైన గుర్తింపును పూర్తిగా మార్చుకుని,తన స్వగ్రామం మరియు కుటుంబ సభ్యుల నుండి పూర్తిగా సంబంధాలను ఆపివేసి, జీవిస్తున్నట్లు గుర్తించారు.అతను గుంటూరులోని ఓ హోటల్లో పని చేసూ ,స్థానికంగా ఉండే ఓ మహిళను కూడా వివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డాడు. ఎటువంటి ఆధారాలను తన వద్ద ఉంచుకోకుండా,తన గతాన్ని పూర్తిగా రహస్యంగా ఉంచిన విధంగా జీవిస్తూ పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ప్రయత్నించాడు.సూర్యాపేట జిల్లా, కోదాడ డివిజన్ పోలీసులు చేసిన ప్రత్యేక కృషితో నిందితుడిని పట్టుకొన్న ఈ ఘటన తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వృత్తి నైపుణ్యత,కృషి,పట్టుదల మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంలో ఒక ఉదాహరణగా నిలిచింది.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్,శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ భగవత్ ఐపీఎస్,జోనల్ ఐజి సత్యనారాయణ ఐపీఎస్, మరియు జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఐపీఎస్ లు కోదాడ డియస్పి శ్రీధర్ రెడ్డి మరియు తన బృంద సభ్యులు సీఐ జి.సి.రాజు ,ఎస్ఐ బాబు, కానిస్టేబుల్ 3139 ఎం.రామరావు,కానిస్టేబుల్ 3376 శంబయ్యలను ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు ప్రకటించటం జరిగింది.